# న్యాయం

రచన: శ్రీ M S. చెలం

ఫిర్యాది తరఫు ప్లీడరు లేచి ముద్దాయిల దోషనిరూపణకు వుపక్రమించేసరికి కుర్చీలో కునికిపాట్లు పడుతున్న న్యాయమూర్తి కళ్ళు తెరచి చెవులదోరబెట్టి వినడానికి వుపక్రమించారు.

ఫి. ప్లీ:-''ముద్దాయిలు ఒకటీ రెండూ కాదు మూడువిధాలుగా నేరస్థులు. యిండియన్ పీనల్ కోడ్ వేయిన్నూటపదారుల సెక్షన్ క్రింద ఆహారపదార్థాల కొరత యేర్పడి దేశం జీవన్మరణ సమస్యలో వున్నప్పుడు కార్మికులసమ్మె చేయటం నేరమవుతుంది. రెండవది. పనిలోనికి రావడానికి సంసిద్ధులైన కొంతమంది పనివాళ్ల పట్లదౌర్జన్యచర్యలకుదిగి వాళ్లను గాయపర్చటం మూడవది; గౌరవనీయుడైన ఫిర్యాదినిరూపణవాక్యాలకు గురిచేయటం :

''ఆరునెలలపూర్వం కార్మికులు సమ్మెచేస్తామని ఫిర్యాదికి తెలియపరిచారు. విశాలహృదయుడైనఫిర్యాదికివారంరోజులు ఆలోచించి కార్మికుల కష్టాలనుగుర్తించినవాడై వాళ్లకోరికలను మన్నించారు. కోరికలను తృప్తిపరచటం మరింత పెంచటమే నన్నట్లుగా ఫిర్యాదికి సహృదయతనుగుర్తించలేని కార్మికులు తిరిగి పదిరోజులకు పూర్వం సమ్మెచేశారు. యింతకంటె దురాశ యేమున్నదో న్యాయమూర్తులు ఆలోచించాలి.

''యీ, పదినాళ్లనుండి ఫిర్యాది యొక్క బియ్యపు కర్మాగారం మూయబడివుంది. దేశం ఆహారపదార్థాల కొరతనుండి రక్షింపబడేందుకు అడ్డుగావున్న యీ ముద్దాయిలను తగినవిధంగా శిక్షించవలసినదిగా ఫిర్యాదిన్యాయమూర్తులను కోరుతున్నాడు.''

ఫిర్యాది తరఫు ప్లీడరు కూచోవటంతో ముద్దాయిల వకీలు లేచి అందుకున్నాడు

''దేశాన్ని కరువుబాధకు గురిచేయాలనేవుబలాటంతో గాని, ప్రభుత్వయంత్రాన్ని స్థంభింపచెయ్యాలని సరదాపుట్టికాని ముద్దాయిలైన కార్మికులు సమ్మెచేయలే

దు. జీవితావసరవస్తువుల ధరలు ఆరుయేడు రెట్లు పెరిగినై. వాళ్లయజమాని లాభాలు కూడా ఆరుయేడు రెట్లు పెరిగినై. కాని కార్మికుల వేతనాల రెట్టింపుకన్న హెచ్చుకాలేదు. యీ స్థితిలో కార్మికులు చేయవలసినది సమ్మెకాక మరేమిటి? తమ్ముతాము రక్షించుకోలేని కార్మికులు లోకాన్ని యెలా రక్షించగలరు?

— "తొలి సమ్మెలో కార్మికుల కోరికను యజమాని మన్నించిన మాట వాస్తవమే. యీ మన్నింపుకారణం ఆయన దయా స్వభావం కానేకాదు. సమ్మెవలన తన లాభాలు మందగిస్తాయనే భీతిచేత వాళ్లకోరికను మన్నించక తప్పలేదు. ధనతృష్ణ చల్లార్చుకొందుకు వ్యాపారం సాగించేవ్యక్తికి తనలాభాన్ని పోగొట్టుకోగల స్థయిర్యంవుండదనే విషయం న్యాయమూర్తులకు తెలియనదికాదు.

"పనిలోనికి వెళ్లడానికి సంసిద్ధులైన కార్మికుల మీద ముద్దాయిల దౌర్జన్య చర్యలకుదిగినమాట వాస్తవమే. కాని ఆస్థితిలో వున్న యెవరైన దౌర్జన్యాన్ని ప్రయోగించాలంటే ఆశ్చర్యపడ వలసిన పనిలేదు. కారణం యేమంటే—ఏ కార్మికులయితే పనిలోనికి వెళ్లడానికి సంసిద్ధులయ్యారో, ఆ కార్మికులే సమ్మె చేద్దామని ముద్దాయిలను మొదట ప్రోత్సహించారు. కాని యజమాని బ్రిటిష్ రాజనీతి వుపయోగించటంవల్ల అనగా కొంతమంది పనివాళ్ళ చాటున కొంతసొమ్ముముట్టచెప్పిన సమ్మెను భగ్నపరిచేందుకు ప్రయత్నించటంతో స్వార్థపరులైన ఆ కార్మికులు తమతోటి వాళ్ళకుజరిగే అన్యాయనికి తలలొగ్గారు. యీ స్థితిలో తక్కిన కార్మికులు దౌర్జన్యంగా ప్రవర్తించారంటే అదివాళ్లదోషమా? లేక దౌర్జన్యాన్ని రేకెత్తించిన సమ్మె విఘాతకుల దోషమా?

"ఆరునెలలు తిరుగకముందే కార్మికులు మళ్లీ సమ్మె చెయ్యాటానికి వాళ్ల దురాశ కారణం కాదు. ఎప్పటికప్పుడు జీవితావసరవస్తువుల ధరలు పెరుగుతూవుండటమే. కార్మికులకు దురాశ ఆవహించినదని భావించినా ఆదోషం కార్మికులదా? వాళ్లకళ్లముందు దురాశాభూయిష్టమైన ప్రపంచం కనిపిస్తోన్నప్పుడు వాళ్లు దురాశాపరులు కావటంలో ఆశ్చర్యం యేముంది?

"పెద్దపెద్ద జీతాలు పొందే ఉద్యోగస్తులు లంచాలు పడుతున్నారు. లక్షాధికారి ఇంకాలక్షలకోసం తాపత్రయపడుతున్నాడు.

కథాంజలి

అన్ని హిగ్గిన్ బాథమ్సు బుక్ స్టాల్సు లోను దొరకును. వెల 0-3-0

తుదకు కోటీశ్వరులు సైతం ధనంకోసం పరుగులు పెడుతున్నారు. వీరంతాదురాశా పరులుకాదా? అయితే వీరంతా తప్పుచేస్తున్నారని నేను అనటంలేదు, రాజ్యాంగ వ్యవస్థ ప్రజల సమిష్టి స్వార్థాన్ని కాంక్షించి ఏవ్యక్తి అయినా స్వార్థపరుడుగా దురాశాపరుడుగా మారకతప్పదు.

కాబట్టి న్యాయమూర్తుల న్యాయాన్ని పరిశీలించి ఖైదు చేయబడిన ముద్దాయిలను నిర్దోషులుగా భావించి విడుదలకు వుత్తర్వు చేయవలసిందిగా ప్రార్థించడమైనది—

వుభయుల వాదన పూర్తి అయాక న్యాయాధికారి యిలా తీర్పు యిచ్చాడు,

చట్ట రీత్యా ముద్దాయిలు దోషులని తేలింది. నిస్సంశయంగా వాళ్లు శిక్షార్హులే. కాని కార్మికులు కరువుగావున్న కాలాన ముద్దాయిలకు కారగారవాసశిక్ష విధించి దేశాన్ని కరువు బాధకు గురిచేయుటం మాఅభిమతంకాదు. ముద్దాయిలందరుఅ[illegible]దు కొరడా దెబ్బలు శిక్ష అనుభవించి సమ్మెకు పూర్వంవున్న వేతనాలతో తిరిగి ఫిర్యాదివద్ద పనిచేయవలసినదిగా తీర్పు యివ్వడమైనది. యిందుకు అతిక్రమించే యెడల యాబది కొరడా దెబ్బల శిక్షను తిరిగి పాత్రులు కావలసివున్నది—

ఇండియా అంతటనూ పేరు సంపాదించినవి.

## మా కొతాదారులకు మనవి!

మా నూతన రకాల దుస్తులను ఒకసారి
పరికించమని కోరుతున్నాం.

Truthful READY MADE CLOTHES

ఇండియాలో అత్యుత్తమ ఖ్యాతిగాంచిన దుస్తులు
మీరెంతదూరం ప్రయాణంచేసినాసరే మా రెడీమేడ్ దుస్తులు
బాగా మన్నుతాయి—అంతటా ఒకేధర.

THE TRUTHFUL MFG. CO., LTD.,
MADURA & BOMBAY.